**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.10-06-2026న బుధవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/7- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 30వ డివిజను నందు గల జి.వి.ఆర్ నగర్ నందు 1500 KL సామర్థ్యము గల మంచినీటి రిజర్వాయర్ నకు నీటిసరఫరా పంపింగ్ మెయిన్ వేయుటకు రూ.329.00 లక్షలతో అంచనాలు 15వ ఆర్ధిక సంఘ నిధులనుండి (1st & 2nd installment) ఆమోదము పొందగా e-procurement నందు టెండరు ప్రక్రియ ద్వారా శ్రీ విఘ్నేశ్వరా కన్స్ట్రక్షన్, నంద్యాల వారికి వర్కు ఆర్డరు ఇచ్చి అగ్రిమెంటు కాబడి పని పూర్తి చేయడం జరిగినది.

తదుపరి G.O.Ms.No.196, Dt.23.09.2022 of Finance (FMU-WR.I) ప్రకారంGST 12% నుండి 18% మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వటం జరిగినది. 18% GST మార్పు వలన, టెండర్ఎక్సెస్ 4.99% వలన, సీనరేజి చార్జీస్ (DMF) అధికం అగుటవలన మొత్తము రూ.386.20లక్షలకు పని విలువ వచ్చినది. కావున, అదనముగా అగు ఖర్చు రూ.60.14 లక్షలకు నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి బిల్లు చెల్లించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచగా, కౌన్సిల్ వారు సదరు అదనపు ఖర్చును 15వ ఆర్ధిక సంఘ నిధుల నుండి చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు కొరకు పంపవలసినదిగా రిమార్కులు జారీ చేసినారు. ఈ సమయములో సదరు పని చేసిన గుత్తేదారు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ను ఆశ్రయించి ప్రస్తుతము Contempt Case వేసినారు.

తద్వారా కమీషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ (CDMA) వారికి RADP ప్రతిపాదనలు పంపగా వారు 15వ ఆర్థిక సంఘ నిధుల మార్గదర్శకాల ప్రకారం వీలుపడదని ప్రతిపాదనలను తిరస్కరించినారు. పని పేరు మరియు నిధుల నమూనా వివరములను క్రింది టేబులు నందు పొందు పరచడమైనది.

| Sl.No. | Name of Work | Original Estimated Cost Sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Revised Work Slip (Amount in Lakhs) | Balance Amount Required from VMC general funds (Amount in Lakhs) |
|---|---|---|---|---|
| 1 | Providing 400mm dia DI K9 Pumping main from Gangiteddula Dibba Padavalarevu Jn to Proposed 1500KL ELSR GVR Nagar Area | 329.00 | 389.14 | 60.14 |

కావున పనిలో GST 12% నుండి 18% పెంచుట, టెండర్ఎక్సెస్ 4.99% వలన, సీనరేజి ప్రొవిషన్స్ (DMF,CONSIDERATION AND MERIT) అధికం అగుట వలన మరియు గుత్తేదారు హై కోర్టు ను ఆశ్రయించినారు కావున, తద్వారా కావలసిన అదనపు నిధులను అనగా రూ.60.14 లక్షలను నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి గుత్తేదారునకు చెల్లించుట కొరకు కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-102203/2022)

సెక్రటరి, 10/6/26

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, : కమీషనరు గారి టేబుల్ నకు,

,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 10-06-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-06-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
సెక్రటరీ. 10/6/26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.10-06-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1 / 7 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

సెక్రటరీ, 10/6/26
విజయవాడ నగరపాలక సంస్థ.